ఎన్‌టీఆర్‌కు నివాళి

ఖమ్మం: ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న తాతా మధు, సండ్ర, కొండబాల, నాయకులు

ఖమ్మం, జనవరి 18: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ఎన్‌టీఆర్ వర్ధంతి సంద ర్భంగా నగరంలోని బైపాస్ రోడ్డు లోగల విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ శనివారం పూల మాల వేసి నివాళి అర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వర రావు, నాయకులు బెల్లం వేణు, వాచేపల్లి లక్ష్మిరెడ్డి, భాషబోయిన వీరన్న, సామినేని హరిప్రసాద్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెంలో..

ఖమ్మం: ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న పగడాల, కర్నాటి, కిరణ్, నాయకులు

రఘునాథపాలెం, జనవరి 18: వైరా రోడ్డులోని మైసమ్మ గుడి సమీపంలో ఎన్టీఆర్ వర్ధం తిని టీడీపీ నాయకులు నిర్వహిం చారు. ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అన్నదానం నిర్వహిం చారు. ఎమ్మెల్సీ తాతా మధుసూ దన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటే శ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మేయర్ పునుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మధిరలో..

మధిర, జనవరి 18: ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ వర్ధంతిని శని వారం పట్టణంలో నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్‌రావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, బీఆర్ఎస్ నాయకులు మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, మండల, పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, కనుమూరు వెంక టేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, కర్నాటి శ్రీనివాసరావు, వార్డుకౌన్సిలర్ వైవీ.అప్పారావు, కొఠారి రాఘవరావు పాల్గొన్నారు.

పరస్పర బదిలీ దరఖాస్తుల పరిశీలన

దరఖాస్తులు పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ చావా శ్రీను, దేవేందర్

ఖమ్మం అర్బన్, జనవరి 18 : ఉపాధ్యాయులు పర స్పర బదిలీలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శనివారం పరిశీలించారు. డీఈవో కార్యాలయ సూపరిం టెండెంట్ చావా శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఉపాధ్యా యుల దరఖాస్తులు, డిక్లరేషన్, సర్వీస్ రిజిస్టర్లలో జీవో నెం 317లో బదిలీ జరిగిందా? ఏ ప్రాంతం నుంచి ఇక్కడకి వచ్చారు? అనే వివరాలను పరిశీలించి నివేదికలో నమోదు చేశారు. మొత్తం 45 మంది పరస్పర బదిలీలకు దరఖాస్తు చేసుకోగా.. శనివారం 32 మంది ఉపాధ్యాయులు మాత్రమే హాజరయ్యారు. మిగిలిన ఉపాధ్యాయులు పరిశీల నకు హాజరయ్యేందుకు ఈ నెల 22 వరకు గడువు ఉంది. కార్యక్రమంలో కార్యాలయ అధికారులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాసుపత్రిని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

వైద్యులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ

ఖమ్మం సిటీ, జనవరి 18: జిల్లా సార్వజనీన ఆసుపత్రిని శనివారం అడిషనల్ కలెక్టర్ శ్రీజ సందర్శించారు. వైద్యాధి కారులతో మాట్లాడారు. దవా ఖాన ఆధునీకరణ, మౌళిక వ సతుల కల్పనపై చర్చించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కిం గ్‌పై దృష్టి సారించాలని సూచిం చారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఒలంపియాడ్‌లో 'శ్రీచైతన్య' సత్తా

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీవిద్య

ఖమ్మం అర్బన్, జనవరి 18: హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ జాతీ య స్థాయిలో నిర్వహించిన జూనియర్ సైన్స్ ఒలంపియాడ్ లోనగరంలోని శ్రీచైతన్య ఒలం పియాడ్ స్కూల్ ఐపీఎల్‌కు చెందిన విద్యార్థులు సత్తా చా టారని డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య తెలిపారు. తమ విద్యాసంస్థ నుంచి తొమ్మిదిమది సత్తా చాటారని చెప్పారు. వారిని చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డీజీఎం చేతన్, ప్రిన్సిపాల్ శర్మ శనివారం అభినందించారు.

బాస్కెట్ బాల్‌లో 'బొమ్మ' ప్రతిభ

ఖమ్మం అర్బన్, జనవరి 18: కేరళలో జరిగిన సౌత్ జోన్ యూనివర్సిటీ బాస్కెట్ బాల్ పోటీల్లో నగరంలోని బొమ్మ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని తులసి సత్తా చాటి నట్లు వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆమెను చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు, సెక్రటరీ ఊదారు శ్రీధర్, ప్రిన్సిపాల్ అభినందించినట్లు పేర్కొన్నారు.

రేషన్‌కార్డులో పేర్ల మార్పు, చేర్పులపై పరిశీలన

బోనకల్లు, జనవరి 18: రేషన్‌కార్డులో కుటుంబ సభ్యుల పేరు మార్పు కోసం దర ఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించామని తహసీల్దార్ అనిశెట్టి పున్నంచం దర్ తెలిపారు. రేషన్‌కార్డులో పిల్లల పేర్లు కొత్తగా పెళ్లయిన వారి కోడళ్ల పేర్లను జతచేయా లని మండల వ్యాప్తంగా 2256 మంది మీ సేవలో దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు అధికారులు పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ గుగులోత్ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మధిరలో బస్‌స్టేషన్ నిర్మాణానికి రూ.10 కోట్లు

మధిర, జనవరి 18: రాష్ట్రంలో పలు కొత్త బస్ డిపోలు, బస్‌స్టేషన్ల నిర్మాణం, బస్‌స్టే షన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. దీనిలో భాగంగానే మధిరలో ఆధునిక బస్టాండ్ నిర్మాణం కోసం రూ.10 కోట్లు నిధులు విడుదలకు అనుమతించింది. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్య మంత్రి ఎన్టీఆర్ మధిరలో రైల్వేస్టేషన్ సమీపంలో శంకుస్థాపన చేసి నిర్మాణాలు చేపట్టారు. ఈ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు ప్రయాణికులు అసౌకర్యంగా ఉన్నం దున డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క కొత్త బస్టాండ్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపిం చారు. పాత బస్టాండ్ సమీపంలో రూ.10 కోట్లతో నిర్మాణం చేపట్టనున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సాగు యోగ్యమైన భూములకే 'భరోసా'

రఘునాథపాలెం: సర్వేను పరిశీలిస్తున్న డీఏవో పుల్లయ్య, ముదిగొండ: వెంచర్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్, పెనుబల్లి: సర్వే నిర్వహిస్తున్న అధికారులు

రఘునాథపాలెం, జనవరి 18: సాగుకు యోగ్యమైన భూములకే రైతు భరోసా అందుతుందని జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి(డీఏవో) డి.పుల్లయ్య తెలిపారు. మండలంలోని కోయచలక గ్రామంలో సాగు యోగ్య మైన భూములను గుర్తించేందుకు వ్యవసాయ శాఖ అధి కారులు చేపట్టిన సర్వేను శనివారం పరిశీలించారు. రైతు లతో ఆయన మాట్లాడుతూ.. సాగు భూములకు మాత్ర మే పెట్టుబడి సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వెంచర్లు, గుట్ట భూములు, క్వారీ భూములను రైతు భరోసా జాబితా నుంచి తొలగించను న్నట్లు తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో సర్వే పూర్తి చేసి నివేదిక సిద్ధం చేస్తామన్నారు. మండల వ్యవసాయ అధి కారి కె.ఉమామహేశ్వర్‌రెడ్డి, ఏఈవోలు పాల్గొన్నారు.

ముదిగొండ మండలంలో..

ముదిగొండ, జనవరి 18: మండలంలోని న్యూ లక్ష్మీ పురం గ్రామంలో రైతు భరోసా పథకం కింద వ్యవసాయే తర భూములను సర్వే చేస్తున్న ప్రక్రియను తహసీల్దార్ శనివారం పరిశీలించారు. సేద్యం కాని భూములను త్వరి తగతిన గుర్తించాలని, సేద్యం అయ్యే భూములకు మాత్ర మే రైతు భరోసా అందేలా చూడాలని అన్నారు. వెంచర్లు, ఇతర నిర్మాణాలుగా మారిన వ్యసాయ భూములను గు ర్తించి నివేధిక అందించాలని అన్నారు. లబ్ధిదారులు అం దుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని కోరా రు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఏవో వేణు, ఏఈవో లిఖిత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చింతగూడెంలో ..

పెనుబల్లి, జనవరి 18: మండలంలోని చింతగూడెం గ్రామంలో వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా శనివారం సర్వే నిర్వహించి వ్యవసాయే తర భూములను గుర్తించారు. కార్యక్రమంలో వ్యవ సాయ విస్తరణ అధికారిణి హర్ష నందిని, భాస్కర్, ఆర్ఐ సుబ్బారావు, ఇంటెలిజెన్సీ అధికారి ప్రసాదరాజు, గంటా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుంది

ఖమ్మం రూరల్, జనవరి 18: నూతన రేషన్‌కా ర్డుల జారీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగు తుందని తహసీల్దార్ పీ రాంప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటింటిసర్వేలో రేషన్‌కా ర్డుల కార్డు కోసం దరఖాస్తు చేసుకొని పేరు రాకపో యిన ఆందోళన చెందవద్దని, రేషన్‌కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందని, మరోసారి అర్హులైన వారి వద్ద నుంచి దరఖాస్తులు తీసుకొని అర్హులైన వారికి మంజూరు చేస్తామన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు.

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం, జనవరి 18: రాష్ట్ర ప్రభుత్వం చేప ట్టిన ఇంటింటి సర్వేలో రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకుని పేరు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది నిరంతర ప్రక్రియ అని తహ సీల్దార్ ఎం.ఉషాశారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో రేషన్‌కార్డుల సర్వే జరుగుతు న్నదని కొంతమంది తమ పేర్లు రాలేదని ఆందోళన చెందవద్దని, అర్హులైన వారి నుంచి దరఖాస్తు తీసు కొని రేషన్‌కార్డు మంజూరు చేస్తామన్నారు.

యూరియా కోసం బారులు తీరిన రైతులు

పెనుబల్లి సొసైటీ వద్ద బారులు తీరిన రైతులు

పెనుబల్లి, జనవరి 18: యూరియా వస్తదో రాదో, ఉంటదో లేదోనని ముందుగానే యూరియా కొనుగోలు చేసేందుకు సొసైటీ కార్యాలయాల వద్ద రైతులు బారులు తీరుతున్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్న యూరియాను పంట వేసిన దానిని బట్టి రైతులకు అందిస్తున్నారు. భవి ష్యత్‌లో యూరియా కొరత ఉంటదేమోనని ముందుచూ పుతో రైతులు సొసైటీ కార్యాలయాలకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. ప్రైవేటు ఫెర్టిలైజర్ షాపులకు ప్రస్తుతానికి యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు సొసైటీ కార్యాలయాలపైనే ఆధారపడాల్సి వస్తున్నది. కనీసం రెండు, మూడు కట్టలు కొనుగోలు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నారు. ఇప్పటి వరకు యూరియా కోసం ఎదురు చూసే పరిస్థితులు లేకపోవడంతో కొరత అనేది కనిపించ లేదు. యూరియా ఇప్పుడు ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసర ఎరువుగా ఉండడం వల్ల రైతులు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. డాల్వా పంటకు ఎన్నెస్పీ జలాలు నీళ్లు పుష్కలంగా రావడంతో ఆయకట్టు రైతులందరూ వరి పంటలపైనే దృష్టి సారించారు. రైతులకు ఎటువంటి ఇబ్బం దులు కలిగించకుండా ఒక్కరోజు ముందు వెనుకైనా అంది స్తామని సొసైటీ సిబ్బంది తెలుపుతున్నారు.

ఈసారి వరి సాగు ఎక్కువ

డాల్వ పంట ఎక్కువగా వేయడంతో రైతులకు వరి పైరు త్వరితగతిన ఎక్కువగా పెరిగేందుకు యూరియానే ఎక్కువగా వాడుతున్నారు. దీనివల్ల రైతులకు కావాల్సిన యూరియా ప్రస్తుతం ఫెర్టిలైజర్ షాపుల్లో లేకపోవడం వల్ల సొసైటీలపైనే ఆధారపడ్డారు. రెండు, మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో యూరియా అందుబాటులో ఉంటుంది.

- ప్రసాదరాజు, మండల వ్యవసాయాధికారి

25నుంచి సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలు

మాట్లాడుతున్న మాచర్ల భారతి

పెనుబల్లి, జనవరి 18: ఈ నెల 25నుంచి 28వ తేదీవరకు సంగా రెడ్డిలో జరుగనున్న సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి పిలు పునిచ్చారు. శనివారం స్థానిక చల మాల సూర్యనారాయణ భవ నంలో నల్లమల అరుణప్రతాప్ అధ్యక్షతన జరిగిన సీపీఎం మండల కమిటీ సమావే శంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దశాబ్ద కాలం గడిచినా ప్రజాస మస్యల పరిస్థితి ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని, వాటి పరిష్కారం కోసం మహాసభల్లో సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయ కులు శీలం సత్యనారాయణరెడ్డి, చలమాల విఠల్‌రావు, గాయం తిరుపతిరావు, మిట్ట పల్లి నాగమణి, చెమట విశ్వనాథం, భూక్యా ప్రసాద్, చలమాల నర్సింహారావు, కండె సత్యం, చిలక రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నిరసన

ఎంపీడీవో ఆఫీస్ ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

రఘునాథపాలెం, జనవరి 18: భూమి లేని వ్యవసాయ కూలీలకు రైతు భరోసా పథకం రూ.12వేలు ఇవ్వా లని సీపీఎం మండల అధ్య క్షుడు ఎస్.నవీన్‌రెడ్డి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అర్హులైన పేదల పేర్లు జాబితాలో లేకపో వడంతో ఎంపీడీవో ఆఫీస్ ఎదుట పార్టీ నాయకులతో కలిసి శనివారం నిరసన తెలిపారు. ఉపాధి హామీ పథకం పని దినాలను సాకుగా చూపుతూ అర్హులైన కూలీలను రైతు భరోసాకు అనర్హులుగా చేయడాన్ని ఖండించారు. దీనిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు దృష్టి సారించి, అర్హులైన పేదలందరికీ న్యాయం చేయాలని కోరారు. కూచిపూడి నరేశ్, షేక్ రహీం, మైబు, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంపీవీ వైరస్‌పై సదస్సు

సత్తుపల్లిటౌన్, జనవరి 18: మండలంలోని కిష్టారం ఓసీ సైట్ ఆఫీస్‌లో సింగరేణి ప్రధాన ఆస్పత్రి హెల్త్ ఆఫీ సర్ లలితా ఆధ్వర్యంలో హెచ్ఎంపీవీ వైరస్‌పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్ఎంపీవీ వైరస్ స్థితిగతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఉద్యోగు లకు వివరించారు. కార్యక్రమంలో కిష్టారం ఓసీ మేనేజర్ రామకృష్ణ, ఇంజినీర్ వీరప్రసాద్, ఏఐటీయూసీ నాయ కులు భరణి, ఐఎన్‌టీయూసీ నాయకులు బాలాజీ, వైద్య బృందం, వెల్ఫేర్ ఆఫీసర్ విజయ్‌సందీప్ పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులను తొలగించిన మున్సిపల్ అధికారులు

మధిర, జనవరి 18: మధిర పట్టణ పోలీస్‌స్టేషన్ నుంచి ప్రభుత్వ టీవీఎం స్కూల్ వరకు ఏర్పాటు చేసు కున్న చిరువ్యాపారుల షాపులను శనివారం మున్సిపల్ అధికారులు పోలీసులు బందోబస్తు మధ్య తొలగించారు. పట్టణంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో మెయిన్‌రోడ్డులోని షాపులు ఎదుట రోడ్డును ఆక్రమించి నిర్మించిన షెడ్డును, షాపుల బోర్డులను తొలగించారు. మా షాపులను తొలగించవద్దని చిరువ్యాపారులు మున్సి పల్ కమిషనర్ సంపత్‌కుమార్‌ను వేడుకున్నారు.

22న సీపీఎం ధర్నా

ఖమ్మం కమాన్ బజార్, జనవరి 18: నగరంలోని అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్న డిమాండుతో ఈ నెల 22న మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు సీపీఎం ఖమ్మం డివి జన్ కార్యదర్శి వై.విక్రమ్ తెలిపారు. నగరంలోని సుంద రయ్య భవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో ప్రజల నుంచి నేరుగా, ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వం దరఖాస్తులను స్వీక రించిందని అన్నారు. వీటిని కాదని, కుటుంబ సర్వే ఆధా రంగా నగరంలో కేవలం 5,295 దరఖాస్తులను మాత్రమే సర్వే చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రేషన్ కార్డుకు అర్హులైన వారు నగరంలో సుమారు 20 వేల మంది ఉన్నారని చెప్పారు. నగరంలో గతంలో సుమారు ఐదువేల మంది పేదలకు అప్పటి ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇచ్చిందని, ఇప్పటివరకూ ఇంటి స్థలాలు చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం నగరంలో 53వేల మంది దరఖాస్తు చేశారని చెప్పారు. వారికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు జబ్బార్, మీరా, శ్రీని వాస్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

21న హైదరాబాద్‌లో లెనిన్ వర్ధంతి సభ

వైరాటౌన్, జనవరి 18: మార్క్సిస్టు మహోపాధ్యా యుడు లెనిన్ శత వర్ధంతి సభ ఈ నెల 21వ తేదీ ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ (ఎంఎల్ మాస్‌లైన్) రాష్ట్ర కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సీవై.పుల్లయ్య, వైరా డివిజన్ కార్యదర్శి కే.అర్జు న్‌రావు తెలిపారు. శనివారం పట్టణంలోని విక్రమ్‌భవ న్‌లో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు నర్సింహారావు, సైదులు, వెంక టేశ్వర్లు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఏపీఎంకు సన్మానం

వేంసూరు, జనవరి 18: ఐకేపీ ఏపీఎంగా పనిచేస్తున్న శ్రీనివాస్ బదిలీపై చింతకాని మండలానికి వెళ్లారు. శని వారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో శ్రీనివాస్‌ను శాలువా, బోకేలతో ఏపీఎం అలివేలు మంగతాయారు, సీసీలు చెన్నారావు, భాస్కర్, షబ్బీర్, ప్రసాద్ సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ఎర్రుపాలెం, జనవరి 18: మూడు రోజుల క్రితం ఎర్రుపాలెం గురుకుల పాఠశాల వద్ద అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. బంధువులు ఎవరూ రాకపోవడంతో మృతదేహాన్ని శనివారం పోస్టుమార్టం అనంతరం ఎర్రు పాలెం ఎస్సై వెంకటేశ్, సిబ్బంది సమక్షంలో ఆర్కే ఫౌండే షన్ నిర్వాహకులు రామకృష్ణ, జ్యోతి, సుదర్శన్, గణేశ్ సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు.

శతాధిక వృద్ధురాలు మృతి

తిరుమలాయపాలెం, జనవరి 18 పిండిప్రోలు గ్రామా నికి చెందిన శతాధిక వృద్ధురాలు మేకల మల్లమ్మ (102) శనివారం అనారోగ్యంతో మృతిచెందింది. మల్లమ్మ కుమారుడు కృష్ణయ్య ఆరు సంవత్సరాల క్రితం మృతిచెం దాడు. ఆమె కోడలు వద్ద పిండిప్రోలులో ఉంటుంది. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

తిరుమలాయపాలెం గురుకులానికి తాళం

అద్దె చెల్లించకపోవడంతో తాళం వేసిన భవన యజమాని

గేటుకు తాళం వేయడంతో బయట ఉన్న విద్యార్థులు

ఖమ్మం, జనవరి 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): అద్దె చెల్లించ కపోవడంతో సోషల్ వెల్ఫేర్ పాఠశాల గేటుకు భవనం యజమాని తాళం వేశాడు. ఈ ఘటన శనివారం చోటు చేసుకుంది. తిరుమలా యపాలెం సోషల్ వెల్ఫేర్ గురుకులాన్ని నగరంలోని పుట్టకోటలో గల ఓ ప్రైవేట్ ఎంబీఏ కళాశాల భవనంలో నిర్వహిస్తున్నారు. దీనికి అద్దె సక్రమంగా చెల్లించకపోవడం, కరెంట్ బిల్లు కూడా కట్టకపోవడంతో రూ.లక్షల్లో బకాయిలు ఉన్నాయి. దీంతో విసిగిపోయిన భవన యజ మాని శనివారం తాళం వేశాడు. రాతపూర్వకంగా ఎప్పుడు ఖాళీ చేస్తారో, లేదా ఇతర సమాచారం రాత పూర్వకంగా ఇస్తేనే తెరుస్తా అని స్పష్టం చేశాడు. దీంతో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్ర సాద్‌రాజు జోనల్ ఆఫీసర్ స్వరూపరాణికి, కలెక్టరేట్‌లోని అడిషనల్ కలెక్టర్ పేషీలో సమాచారం అందజేశారు. అయితే సంక్రాంతి సెలవు లకు వెళ్లిన విద్యార్థులు శనివారానికి సుమారు పది మంది కళాశాలకు చేరుకున్నారు. కొందరు కొంతసేపు బయట వేచి ఉండి తర్వాత గోడ దూకి పాఠశాలలోకి వెళ్లారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

కూసుమంచి, జనవరి 18: ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 16 పరీక్షా కేంద్రాల్లో శనివారం నిర్వహించిన పాలేరు జవహర్ నవో దయం ఆరోవ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని పాలేరు విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఆరోవ తరగతిలో 80 సీట్లకు 3,213 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,625 మంది పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఖమ్మం లోని నాలుగు కేంద్రాలను డీఈవో సోమశేఖరశర్మ, సత్తుపల్లిలో రెండు పరీక్షా కేంద్రా లను పాలేరు విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసు పరిశీలించారన్నారు. సత్తుపల్లిలోని ఒక సెంటర్‌లో అమ్మాయి ఫోటో ఉండగా అబ్బాయి పరీక్షకు హాజరు కాగా అనుతించలేదని మిగిలిన అన్నీ కేంద్రాల్లో సజా వుగా పరీక్ష జరిగిందని తెలిపారు.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఎర్రుపాలెం, జనవరి 18: రాష్ట్ర వ్యాప్తగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, జన రల్ గురుకులాల్లో 5వ తరగతి, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎర్రుపాలెం మండల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పొట్ట పింజర చిట్టిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సారి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహిస్తుందని పేర్కొ న్నారు. ఫిబ్రవరి 1వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యార్థుల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతంలో వారికి రూ.2 లక్షల లోపు ఉండాలని, ఉన్న మీ సేవా కేంద్రాల్లో దర ఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యార్థుల కుల, ఆదాయ, జనన ధ్రువీ కరణ పత్రం, ఆధార్‌కార్డు, పాస్‌ఫోటో అభ్యర్థి సంతకంతో పాటు, రూ.100 తీసుకొని వెళ్తే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని వెంటనే హాల్ టికెట్ పొందవచ్చని పేర్కొన్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

మామిళ్లగూడెం/ఖమ్మం అర్బన్, జనవరి 18: ఆర్ఆర్‌బీ, ఎస్ఎ స్సీ, బ్యాంకింగ్ తదితర ఉద్యోగ పరీక్షల ఫౌండేషన్ కోర్సులకు బీసీ సంక్షేమ శాఖ, బీసీ సడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణకు దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శనివారం ఓ ప్రక టనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన బీసీ, ఎస్టీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హతగల వారు ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు tgbcstudycircles.cgg.gov.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకో వచ్చని తెలిపారు. శిక్షణ తరగతులు ఫిబ్రవరి 15న ప్రారంభమవుతా యని పేర్కొన్నారు. నాలుగు నెలలపాటు శిక్షణ ఉంటుందని తెలి పారు. బుక్స్ ఫండ్, ప్రతి నెల ఉపకార వేతనం ఇస్తారని వెల్లడిం చారు. మరిన్ని వివరాలకు 9573859598, 9441931359 సెల్ నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

21న ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడాపోటీలు

ఖమ్మం సిటీ, జనవరి 18: ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్న మెంట్‌లో భాగంగా ఈ నెల 21న జిల్లాలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గులకు క్రీడాపోటీలు ని